క్లుప్తంగా

మేడేను విజయవంతం చేయాలి



మేడే కరపత్రం విడుదల చేసిన నాయకులు

ఏలూరు (టూటౌన్): 138వ మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని వీవీనగర్ ఏరియా మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మేడే కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మోదీ ఫాసిస్టు దోరణులకు, మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా మేడే జెండా ఎగురవేయాలని, సమావేశాలు, సభలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని కోరారు. ఘడసాల రమణ, మంగరాజు రాము, పల్లి గంగరాజు, మీసాల రమణ, కోరాడ అప్పారావు, గుంజ వెంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, వార్షిక మరమ్మతుల నిమిత్తం ఈ నెల 28న నగరంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ తెలిపారు. అగ్రహారం, న్యూ మార్కెట్ ఏరియా, తూర్పువీధి, మెయిన్ బజార్, టీచర్స్ కాలనీ, వెన్నవల్లివారిపేట, నవాబ్ పేట, సత్యనారాయణపేట, లంబాడీ పేట, బెనర్జీ పేట, కెనాల్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- 16వ డివిజన్‌లో రూ.కోట్లతో అభివృద్ధి పనులు
- 450 మంది పేదలకు ఇళ్ల స్థల పట్టాల పంపిణీ
- డ్రెయినేజీ నిర్మాణానికి రూ.112.18 కోట్లతో ప్రణాళిక

ఏలూరు టౌన్: ఏలూరు వన్‌టౌన్ ప్రాంతంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఆళ్ల నాని తనదైన శైలిలో ప్రత్యేక ప్రణాళిక అమలు చేశారు. కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల ఆధ్వర్యంలో 16వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కొంత మేర పరిష్కారం చూపారు. రూ.80 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించారు. రూ.3.50 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, పంప్ కమ్ సంప్ హౌస్, స్క్రీన్ గ్రిట్ చాంబర్లు నిర్మించారు. వైఎంహెచ్‌ఏ రోడ్డు ప్రాంతంతోపాటు, డివిజన్‌లోని అరుంధతీపేట, కొబ్బరితోట ప్రాంతాల్లోనూ అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టారు. 450 మంది పేదలకు ఇళ్ల స్థల పట్టాలు మంజూరు చేశారు. అమృత్ 2.ఓ పథకంలో ఏలూరు నగరానికి రాష్ట్ర సర్కారు రూ.361 కోట్లు మంజూరు చేసింది. ఇందులో వన్‌టౌన్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.112.18 కోట్లు కేటాయించింది. 2023 మే నెల 19న ప్రభుత్వం జీఓ జారీ చేయగా, ఏలూరు ఇంజినీరింగ్ అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. ఎన్నికల అనంతరం ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు.



అండర్‌గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణ పనులు





ఏలూరు 16వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



వన్‌టౌన్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సంప్ నిర్మాణం



వన్‌టౌన్‌లో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పంప్ హౌస్

పథకాలు బాగున్నాయి



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మా కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయి. కుటుంబంలోని అందరికీ మంచి జరిగింది. సొంత ఇల్లు కట్టుకోవటానికి స్థలం మంజూరు చేశారు. చేయూత, డ్వాక్రా రుణమాఫీ, నా భర్తకు పింఛన్ వస్తుంది. మళ్లీ ఇలాంటి ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నాం.

– కొత్తపల్లి కుమారి, 16వ డివిజన్

సొంతింటి కల నెరవేరింది



పక్కాగా కట్టుకున్న సొంతింటిలో జీవించాలనే కోరిక ఇంతకాలానికి నెరవేరింది. మాకు పోణంగిలో ఇంటి స్థలం, ఇల్లు వచ్చింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వల్లే మాకు మేలు జరిగింది. ఏలూరు ఎమ్మెల్యే నాని పేదలకు మంచి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆళ్ల నానిలకు కృతజ్ఞతలు.

– పంతం మరియమ్మ, వన్‌టౌన్ ఏలూరు

రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే పేదలకు మేలు జరిగింది. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి మంచి పనులు చేయలేదు. ఏలూరు నగరంలో 30 వేల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చారు. మాకు రిజిస్ట్రేషన్ చేయించి మరీ ఇంటి పట్టా అందించారు. జగన్‌తోనే పేదలందరికీ మరింత మేలు జరుగుతుంది.

– మెరుగుమాల సాయిరేఖ, 16వ డివిజన్

సమస్యల పరిష్కారానికి కృషి



ప్రధాన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఆళ్లనాని సహకారంతో కృషి చేస్తున్నాం. మరోసారి జగనన్న సీఎం అయితే వన్‌టౌన్‌లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. కరోనా కాలంలో అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. డివిజన్‌లోని 450 మందికి ఇంటిపట్టాలు అందజేశాం.

– జిజ్జువరపు విజయనిర్మల, కార్పొరేటర్

పథకాల కరపత్రం విడుదల



సమావేశంలో సంక్షేమ పథకాల కరపత్రం విడుదల చేసిన రవిప్రకాష్

ఏలూరు (టూటౌన్): సంక్షేమ పథకాలు కొనసాగేందుకు మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ కోరారు. స్థానిక సాయినగర్‌లో దళితసేన, మహిళా చైతన్యసేన కార్యకర్తల సమావేశం శుక్రవారం సాయంత్రం ఏలూరు నగర మహిళా చైతన్య సేన అధ్యక్షురాలు సువార్త అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రవిప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి జగన్‌ను సీఎంగా, ఆళ్ల నానిని ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో మహిళా చైతన్యసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతాళ జయసుధ, ఏలూరు నగర ఉపాధ్యక్షురాలు పూర్ణిమ, పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడ్పీ సెంటర్‌లో వాహన తనిఖీలు

ఏలూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సాయుధ బలగాలతో కలిసి విస్తృతంగా వాహన తనిఖీలు చేస్తున్నారు. ఎస్పీ మేరీప్రశాంతి ఆదేశాల మేరకు ప్రతి స్టేషన్ పరిధి, జాతీయ రహదారులు, ఏలూరు నగరంలోని పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఏలూరు జెడ్పీ సెంటర్‌లో త్రీటౌన్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో కలిసి తనిఖీలు చేశారు. నగదు, మద్యం అక్రమ రవాణాను నిరోధించేందుకు చర్యలు చేపట్టామని ఎస్‌ఐ ప్రసాద్ తెలిపారు.

గడపగడపలోనూ సంక్షేమం



ఏలూరు అభివృద్ధిపై చిత్రపటాన్ని ఎమ్మెల్యే నానికి బహూకరిస్తున్న పార్టీ నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో సుమారు రూ.447 కోట్ల పథకాల లబ్ధి ప్రజల ఖాతాల్లో జమైందని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 37, 38 డివిజన్లల్లో శుక్రవారం రాత్రి ఆయన కార్పొరేటర్లు తోట హేమమాధురి, తోలేటి వెంకట అన్నపూర్ణ ఆధ్వర్యంలో సుబ్బమ్మదేవి స్కూల్ ప్రాంతం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, మరోసారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఏలూరు జిల్లాలో 7 అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానాలను కైవశం చేసుకోవడం ఖాయమని అన్నారు. ఇడా చైర్మన్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు కొంపెల్ల తాయారు, పార్టీ నాయకులు తోట అప్పారావు, తోట శివ, రత్నకుమార్, బాబీ, సారిక దుర్గ, బొండాడ దుర్గారావు, చలువాది పవన్, ఎం రమాదేవి, కె.వెంకటలక్ష్మి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ వైఎస్వీ శివరావు ఉన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	28	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	26	చిక్కుడు కాయలు	88
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	48
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	04, 06
బెండకాయలు	24	కంద	64
పచ్చిమిర్చి	50	బీట్‌రూట్	34
కాకర కాయలు	30	కీరా దోస	40
బీరకాయలు	20	ఫ్రెంచ్‌బీన్స్	140
బీరకాయలు (పందిరి)	30	అల్లం	170
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	34-50	పాలకూర	10
దొండకాయలు	30	చుక్కకూర	10
బంగాళదుంపలు	32	తోటకూర	07
ఉల్లిపాయలు	24	గోంగూర	07
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణి	--
అనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	15-20	చిలకదదుంప	36

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	18
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	38
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	44
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	26

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.15	4822	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	24
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	12
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	31
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	31
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	22
ఏలూరు -తిరుపతి	16.00	4830	19

వైఎస్సార్ సీపీతోనే ఏలూరు అభివృద్ధి



ఏలూరులో ఏఎంసీ చైర్మన్ చిరంజీవులు, కోఆప్షన్ సభ్యుడు జాన్‌ల ప్రచారం



45వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఇలియాస్ పాషా, దినేష్



13వ డివిజన్‌లో పథకాలను వివరిస్తున్న యువజన అధ్యక్షుడు నరేంద్ర

ఏలూరు నగరంలో జోరుగా ఎన్నికల ప్రచారం

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గ అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, మరోసారి సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అధికారంలోకి తేవాలని, వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని చెబుతున్నారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కబ్జాలు, దౌర్జన్యాలు, సెటిల్‌మెంట్లు లేని ప్రశాంతమైన జీవనానికి మరోసారి ఎమ్మెల్యేగా ఆళ్ల నానిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 47వ డివిజన్ ఇజ్రాయేల్‌పేటలో ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్నుల జాన్‌గురునాథ్ ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే నానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఏఎంసీ డైరెక్టర్ మేతర సురేష్, కోలా స్వర్ణలత, వీరపోగు సరితా తదితరులు ఉన్నారు.

- 50వ డివిజన్ ఎంఆర్‌సీ కాలనీలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ ఆధ్వర్యంలో కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ క్లస్టర్–3 అధ్యక్షుడు మంచెం మైబాబుతో కలిసి ఆయన గడపగడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వీవర్స్ సొసైటీ చైర్మన్ కొల్లిపాక సురేష్, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు పొలిమేర హరికృష్ణ, గవరపేట నాయుడు, మానుకొండ శ్రీను, మయూరి శ్రీను తదితరులు ఉన్నారు.
- వన్‌టౌన్ 9వ డివిజన్‌లో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్, పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు యల్లాపు మోజెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాని విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు సంక్షేమాన్ని అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పార్టీ ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు పాలడుగు మురళీశ్యామ్, పార్టీ నాయకులు లంకలపల్లి గణేష్, నాయకులు ఎండీ ఇమ్రాన్, దేవరకొండ నాగేశ్వరరావు, నేతల కోటి తదితరులు ఉన్నారు.
- 45వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ ఇలియాస్ పాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకు చేకూరిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పసుపులేటి దినేష్, పార్టీ నేతలు ఉన్నారు.
- 13వ డివిజన్‌లో పార్టీ నగర యువజన అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాని, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలకు అందిన సంక్షేమంపై ఆరా తీశారు.
- 46వ డివిజన్‌లో పార్టీ ముస్లిం మైనార్టీ నగర అధ్యక్షుడు రియాజ్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నానికి మద్దతుగా నిలవాలని కోరారు. ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.





9వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్, 46వ డివిజన్‌లో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న ముస్లిం మైనార్టీ నేతలు

వలంటీర్ల రాజీనామా



ఎమ్మెల్యే నానిని కలిసిన వలంటీర్లు

ఏలూరు టౌన్: ఏలూరు టూటౌన్ 16వ సచివాలయం పరిధిలో 10 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వీరంతా శుక్రవారం ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కల్యాణ్ లాంటి రాజకీయ నాయకులు వలంటీర్ల సేవలను తక్కువ చేస్తూ వారి మనోభావాలు దెబ్బతినేలా కుటిల రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు టీడీపీ కూటమికి సరైన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తుమరాడ స్రవంతి, నాయకులు సామంతుల లక్ష్మణరావు తదితరులున్నారు.



జెడ్పీ సెంటర్‌లో వాటర్ పౌంటేయిన్‌లో ఐ లవ్ ఏలూరు



కార్పొరేషన్‌లో ఐ లవ్ ఏలూరు

ఆకర్షణీయంగా 'ఐ లవ్ ఏలూరు'

ఏలూరు నగరం నూతన శోభను సంతరించుకుంది. పర్యావరణహితం, ఆహ్లాదం అందించేలా నగరంలోని పలు కూడళ్ల వద్ద రూపుదిద్దిన ఐ లవ్ ఏలూరు సెల్ఫీ స్పాట్లు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఫైర్‌స్టేషన్ సెంటరులో సేవ్ ఎర్త్ అంటూ రెండు చేతుల్లో గ్లోబ్, ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఐ లవ్ ఏలూరు, జెడ్పీ సెంటరులో వాటర్ పౌంటేయిన్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్ / ఏలూరు



కొత్తబస్టాండ్ వద్ద బ్రిడ్జిపై ఏర్పాటు చేసిన లైటింగ్, ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో సేవ్ ఎర్త్ (అంతరచిత్రం)